بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحْمَدُهٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ   وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 24.03.2017 (Telugu)**

# ఇస్లాం అందమును ప్రపంచానికి చూపే బాధ్యత అహ్మదీయులమైన మనదే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ తఆలా విజయులగుటకే పంపాడు. ఇప్పుడు వారి ద్వారనే ఇస్లాం వ్యాపించును.

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 24.03.2017 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

నిన్న 23 మార్చి యుండెను. 23 మార్చి రోజునకు జమాఅత్‌లో చాలా ప్రాముఖ్యత గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇదే రోజున బైఅత్ ద్వారా అధికారంగా జమాఅత్‌ను స్థాపించారు. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ నేనని వారనిరి. దైవ ఏకత్వమును స్థాపించి హృదయములలో దైవ ప్రేమను కల్పించుటకు నేను వచ్చానని కూడ వారనిరి. భూతలంపై నివసించుచున్న వివిధ ప్రజలను వారు ఐరోపా లేదా ఆసియాకు చెందినను సత్యస్వభావము గల వారిని దైవ ఏకత్వము వైపు ఆకర్షించి, తన దాసులను ఏకైక ధర్మములో చేర్చాలని అల్లాహ్ తఆలా ఆశించెనని వారు తెలిపిరి. అల్లాహ్ తఆలా ఉద్దేశము ఇదే. ఇందుకే నేను పంపబడ్డాను. మృదువు, సద్గుణములు, దుఆల ద్వారా గట్టిగా ఈ ఉద్దేశమును అనుసరింపుము.

మరొక సందర్భమున వారిట్లనిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ, వారిని ప్రేమించినందన నాకీ స్థాయి, పదవి లభించినది. అందుకే ఆ ప్రవక్తను ప్రేమించి, అతన్ని అనుసరించగలరని సకల మానవులకు సందేశమందించుచున్నాను. దీని వలన అల్లాహ్ తఆలాతో సంబంధము కూడ ఏర్పడును. నిజమైన దైవ ఏకత్వ ఆరాధకులగుదురు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప ప్రజలకు మరో ప్రవక్త గాని లేదా సిఫారసు చేయువాడు లేదు. కనుక ఆ మహా గొప్ప ప్రవక్తతో నిజమైన ప్రేమను ఏర్పరచుకొనుటకు ప్రయత్నించుము. ఆకాశమున మోక్షము పొందినవారిగా వ్రాయబడుటకు ఇతరులకు అతనిపై ఎలాంటి ప్రాధాన్యతనివ్వకుము. మరణించిన తరువాత లభించునది మాత్రమే మోక్షము కాదు. ఈ ప్రపంచములో తన కాంతి చూపునదే నిజమైన మోక్షము. మోక్షము పొందిన వారెవరు ? దేవుడు నిజమని, అతని ప్రాణులకు మధ్యవర్తి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అని, ఆకాశము క్రింద అతనికి సమానమైన ప్రవక్త మరొకరు లేరని, ఖుర్‌ఆన్‌కు సాటిగా మరొక గ్రంథము లేదని, ఈ పవిత్ర ప్రవక్త తప్ప మరొకరికి శాశ్వత జీవితము ప్రసాదించుటకు అల్లాహ్ తఆలా ఇష్టపడలేదని విశ్వసించువారే మోక్షము పొందిన వారు.

ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ స్థాయిని, వారితో ప్రేమను వారు సదా బహిర్గతపరచారు. ఈ ప్రేమ, స్థాయిని సదా గుర్తుంచుకోవలెనని తన అనుచరులకు కూడ వారు నొక్కి చెప్పారు. అహ్మదీయులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాయి కంటే ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని తగ్గిస్తారని అనేవారు క్రూరులు. నేడు అల్‌జీరియాలో కూడ అహ్మదీయులపై ఈ ఆరోపణ చేయబడుచున్నది. ఆరోపించి కారాగారములలో బంధించుచున్నారు. తుదకు వారిప్పుడు స్త్రీలను వీడడం లేదు. వాజ్యములు మోపడం మొదలు పెట్టారు. కాని స్త్రీలు కూడ నాకిట్లు సందేశము పంపుచున్నారు. మేము మసీహ్ మౌవూద్‌ను విశ్వసించాము, వారిని విశ్వసించిన తరువాతనే మాకు నిజమైన దైవ ఏకత్వము, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, అంతస్థు తెలిసినది.

వారితో నిజమైన ప్రేమ విషయము తెలిసినది. మేమెలా మా విశ్వాసమును వీడగలము. ఈ అహ్మదీయుల కొరకు అల్లాహ్ తఆలా సౌలభ్యములను కలిగించాలని ఒక వైపు మేము దుఆ చేయుచు అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు దైవ ఏకత్వ స్థాపన, ఇస్లాం పునర్వైభవము కొరకు వచ్చిన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికున్ని విశ్వసించే అనుగ్రహము అల్లాహ్ తఆలా ఈ ముస్లిములకు కలిగించాలని కూడ దుఆ చేయుచున్నాము. అల్లాహ్ తఆలాతో ప్రేమ, దైవ ఏకత్వ స్థాపన కొరకు వారిలో గల తపన వారి పదములలో లభించును. వారినుద్దేశించి అల్లాహ్ తఆలా ఇట్లనెను. పక్షి తన గూడుకు ఎగురుకుంటూ వచ్చుచున్నట్లు ఎంతో నమ్మకముతో నా ఆత్మ నీ వైపు ఎగురుకుంటూ వచ్చుచున్నది. కాని నా కొరకు లేదా నా గౌరవము కొరకు కాదు. నిన్ను గుర్తించుటకు, నీ పవిత్ర మార్గములను అనుసరించుటకు మాత్రమే. తద్వారా నీవు పంపిన వానిని తిరస్కరించి సన్మార్గము నుండి దూరము కాకూడదనే నేను నీ శక్తి సంకేతమును తిలకించదలచితిని. నీవు నన్ను పంపినావని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. నన్ను బలపరచుచు పెద్ద పెద్ద సంకేతములను బహిర్గతము చేశావు. తుదకు రమజాన్‌లో బవిష్యవాణి ప్రకారము గ్రహించాలని సూర్య, చంద్రాదులను కూడ ఆజ్ఞాపించితివి. నీవే నా దేవుడవని నేను గర్తుపట్టెదను. చిన్న బాలుడు తల్లిని చూచి ఎగిసిపడినట్లే నీ పేరుతోనే నా ఆత్మ ఎగిసిపడును. కాని అధికులు నన్ను గర్తు పట్టలేదు, నన్ను స్వీకిరంచలేదు. ఈ విషయముతో వారికి అల్లాహ్ తఆలాతో ప్రేమ గలదని, అతని గొప్పతనమును స్థాపించుటకు గల తపన తెలియడంతో పాటు మానవత్వమును రక్షించుటకు గల అతి వ్యాకులత కూడ కనిపించును. అల్లాహ్ తఆలాతో ప్రేమ నిప్పు రవ్వల ఇతరుల హృదయములలో కూడ ఏర్పడాలని వారికెంతో తపన యుండెను. దీని గురించి వారిట్లు తెలిపిరి.

సర్వశక్తిమంతుడైన ఒక దేవుడు తనకున్నాడని ఇంత వరకు తెలియని వాడెంత దురదృష్టవంతుడు. మన దేవుడే మన స్వర్గము. మన గొప్ప అభిరుచులు మన దేవునిలోనే గలవు. ఎందుకనగా మేము అతన్ని చూచితిమి. అతనిలో ప్రతి అందమును పొందాము. ప్రాణమిచ్చి తీసుకోవలసి వచ్చినను ఈ నిధి తీసుకోదగినది. సర్వమును కోల్పోయి కొనుగోలు చేయవలసి వచ్చినను ఈ వజ్రము కొనదగినది. ఓ అభాగ్యులారా! ఈ చెలిమ వైపు పరుగెత్తుము. ఇది మీ దాహమును తీర్చును. ఇది మిమ్ములను రక్షించు జీవిత చెలిమ. నేనేమి చేయగలను ? ఈ శుభవార్తను ఎలా హృదయములలో నాటగలను. మీకొక దేవుడున్నాడని ప్రజలు వినుటకు వీధులలో నేనెలా సాటింపు చేయగలను ? వినుటకు ప్రజల చెవులు తెరుచుకొనుటకు నేనే ఔషధముతో చికిత్స చేయగలను.

ఈ పదముల లోతులో ఎంత బాధ గలదు. వాస్తవానికి ప్రతి పదములో బాధాతప్త అనేక కోణములు గలవు. ప్రతి పదమునకు అనేక మడతలు గలవు. ప్రతి మడతలో బాధ గలదు. వీటి లోతులోకి ప్రతి ఒక్కరు తమ తమ అవగాహన, వివేకము ప్రకారము వెళ్లవచ్చును.

వారిట్లనిరి. మీరు దేవునివారైరనచో నిశ్చయముగా దేవుడు మీ వాడగును. మీరు నిద్రించుచున్న సమయమున దేవుడు మీకు రక్షణగా యుండును. శత్రువు మీకు తెలియకున్నను దేవుడు అతన్ని చూడును. అతని ప్రణాళికలను విచ్ఛిన్నం చేయును. మీ దేవునిలో ఏ ఏ మహిమలు గలవో మీకింకా తెలియదు. మీకు తెలిసినచో మీరు ప్రపంచము కొరకు తీవ్రంగా బాధ పడ్డ రోజు రానే రాదు. దేవునితో ఈ సంబంధమును మనము పొందవలెను, స్థాపించుకోవలెను. తమను నమ్మేవారు ఈ ప్రామాణికాన్ని పొందవలెనని వారు ఆశించేవారు. దేవుడు మాత్రమే యున్నాడు. మీకు కనులున్నచో ఇతరత్రా మొత్తం శూన్యమని మీకు కనిపించును.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ, వారితో గల ప్రేమానురాగము వలన దైవ ఏకత్వ స్థాపన, ఇస్లాం పునరుజ్జీవ కార్యము వారికి లభించినది. ఈ ప్రేమానురాగ దృశ్యములు మనకు వారి జీవితములో ఎలా కనిపించును. ఇందుకు అనేక సంఘటనలు లభించును.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికి పట్ల ఇస్లాం వ్యతిరేకుల అవహేళనతో కూడిన మాటలను విని వారు తమ హృదయ స్థితిని ఇట్లు వ్యక్తపరచిరి. మన రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి పట్ల ఈ ప్రజల అవహేళన నా హృదయానికి కలిగించనంత బాధ మరే విషయము నాకు కలిగించలేదు. ఉత్తమ మానవుడైన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికికి వ్యతిరేకంగా వీరు చేయుచున్న బాధాతప్త ఆరోపణలు నా హృదయమును తీవ్రంగా గాయపరచినవి. దైవ ప్రమాణముగా! నా సంతానము మొత్తం, నా సంతాన సంతానము మొత్తం, నా మిత్రులందరు, నా సహాయకులందరు నా కనుల ముందు హతమార్చబడినను, స్వయముగా నా చేతులు, కాళ్లు కొట్టి వేసినను, నా కంటి గుడ్డు పీకి వేయబడినను, నా ఆశలన్నిటి నుండి నేను దూరము చేయబడినను, నా సంతోషములు, నా ఆనందములని దూరమైనను, ఈ విషయములన్నిటి కంటే పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అపవిత్ర దాడులు చేయడం అధిక భారమగును.

ఎవరైనా ఇటువంటి భావములను వ్యక్తపరచగలరా. ప్రేమ, ఆప్యాయత ప్రకటలను చేసేవారు చాలా మంది యున్నారు. ప్రవక్త గౌరవము పేరున, ఖత్మె నబువ్వత్ మాటున కుట్ర, పీడనము, రక్తపాతమునకు పాల్పడేవారు చాలా మంది యున్నారు. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని ప్రపంచముచే నమ్మించేందుకు, ఇస్లాం, ఖుర్ఆన్‌ను ప్రపంచములో వ్యాపింపజేయుటకు వారు చేసిన కృషి ఏమిటి ? వారి మాటలు కేవలం నోటి ప్రకటనలు మాత్రమే కాదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో గల ప్రేమ, ఆప్యాయత ప్రకటన వారి హృదయ పిలుపని, వారి ప్రతి కర్మతో నిరూపితమైనదని వారితో సంబంధించిన వ్యక్తులు ఇతరులు కూడ సాక్ష్యమిచ్చారు.

అల్లాహ్ తఆలా తుది ధర్మము ఇస్లాం అని, అది పరిపూర్ణ, సంపూర్ణ ధర్మమని నిరూపించుటకు వారిదంతా చేశారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో గల ప్రేమ వలన వారి స్థాయిని ఒప్పించుటకు చేశారు. వారి స్థాయే అసలు స్థాయి అని ప్రపంచానికి చెప్పుటకు చేశారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మము లాంటి ధర్మము మరొకటి లేదని వారు ప్రపంచానికి, ప్రపంచ మతాలకు తెలిపారు. వారికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రేమను విమర్శకులు చదవగలరు. దానిని ఆలోచించి పరీక్షించవలెను. కేవలం విమర్శించడం మూర్ఖత్వమనబడును. ఒక విశ్వసనీయ విద్యార్థి, ఉపకారమును అంగీకరించు సేవకుని వలె ఇదంతా నాకు నా యజమాని హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వలన, వారి అనుసరణ వలన లభించినదని వారు సదా తెలిపారు. దీనిని వ్యక్తపరచుచు వారొక చోట ఇట్లనిరి. నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో లేకున్నచో, వారిని అనుసరించనిచో ప్రపంచ పర్వతములకు సమానంగా నా కర్మలున్నను నాకెన్నడు ఈ దైవవాణి పొందు సత్కారము లభించేది కాదు.

ఈ విషయములు విన్న తరువాత కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విమర్శించేవారు క్రూరులు, మూర్ఖులు, అశాంతి కారకులని మాత్రమే మనము చెప్పగలము. పెద్ద పెద్ద విద్యావంతులనబడు వీరి విషయము అల్లాహ్ తఆలాకు అప్పగించుచున్నాము. దైవ ఏకత్వ స్థాపన, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, అంతస్థును స్పష్టపరచుటకు, ప్రపంచాన్ని వారి పతాకము నీడన తీసుకొచ్చుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉద్దేశమైనట్లే ప్రజల హక్కులను చెల్లించుట, అల్లాహ్ తఆలా ప్రాణుల పట్ల దయ చూపుట, దానిని ఆచరించుట కూడ వారి ఉద్దేశమైయుండెను. బైఅత్ నిబంధనలలో కూడ ఈ నిబంధన గలదు. 4వ నిబంధనలో ఇట్లు గలదు. సాధారణ ప్రాణుల పట్ల సాధారణంగా, ముస్లిములకు ప్రత్యేకంగా తమ ఆత్మ ఉద్రేకముల వలన అక్రమంగా బాధించకూడదు. మరల తొమ్మిదవ నిబంధనలో కూడ ఇట్లు గలదు. అల్లాహ్ ప్రాణుల పట్ల కరుణలో కేవలం అల్లాహ్ తఆలా కొరకే నిమగ్నమైయుందును. నాకు సాధ్యమైనంత వరకు ప్రజలకు లబ్ది చేకూర్చెదను. దీని ప్రకారము ఇస్లామీయ బోధనను ప్రస్తావించుచు వారిట్లనిరి.

ధర్మము రెండు భాగములలో విభజించబడి యున్నది. ఒకటి అల్లాహ్ తఆలాను ప్రేమించుట, మరొకటి ప్రజలను ప్రేమించుట. వారి ఆపదను తన ఆపదగా భావించి వారి కొరకు దుఆ చేయుట.

మరొక చోట వారిట్లనిరి. ప్రపంచములో నాకెవరు శత్రువులు లేరని నేను ముస్లిములకు, క్రైస్తవులకు, ఆర్యులకు స్పష్టముగా తెలుపుచున్నాను. ఒక కరుణామయ తల్లి తన పిల్లలను ప్రేమించినట్లే కాక అంత కన్నా ఎక్కువ నేను ప్రజలను ప్రేమిస్తాను. సత్యమును హతమార్చు అసత్య విశ్వాసములకు నేను శత్రువుడను. మానవులకు సహకరించుట నా కర్తవ్యము. అసత్యము, అన్యారాధన, దౌర్జన్యము, ప్రతి దురాచారము, అన్యాయము, దుష్ప్రవర్తన నుండి దూరముండుట నా సూత్రము.

మసీహ్ చేతులతో అల్లాహ్ తఆలా నాటిన ఈ విత్తనము అల్లాహ్ తఆలా కృపానుసారము పెరుగుచున్నది, వ్యాపించుచున్నది. దీని సశ్యశ్యామల శాఖలుగా మనము మారదలచినచో అల్లాహ్ తఆలాతో ప్రేమ, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రేమ, తమ కర్మలు, ప్రజల పట్ల ఆప్యాయత, కరుణను మనము ఎలా చేసుకోవలెననగా మన ప్రతి చర్యతో అది కనిపించవలెను. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్)

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................